
# పులి చంపిన లేడి నెత్తురు

మోపిదేవి
దుర్గా ప్రసాదరావు




"సోదర భారతీయుల్లారా. . ."

మైక్‌లో గొంతు చించుకుంటున్నాడు పీలగా ఉన్న మనిషొకడు.

"మన రాష్ట్రంలోని వారికి చాలినన్ని ఉద్యోగాలు మన రాష్ట్రంలోనే దొరకడం లేదు. అటువంటి పరిస్థితులలో ఉన్న కాసిని అవకాశాలు పొరుగువాడు వచ్చి తన్నుకుపోతుంటే చూస్తూ ఊరుకోవడం ధర్మం కాదు. ఏ గడ్డమీది వాడికి ఆ గడ్డమీదనే ఉద్యోగం ఉండాలి. పరాయివాడు రాకూడదు. పక్క రాష్ట్రం వాడికి ఇక్కడ బ్రతకడానికి, మనల్ని దోచుకోవడానికి హక్కు లేదు."

"అహా! ఎంత చక్కగా చెప్పుతున్నావు, నాయనా!" కొంచెం దూరంగా ఉన్న బస్‌స్టాపులో నిలబడి ఉక్రోషం పట్టలేక గొణుక్కున్నాను.

బి. ఎ. డిగ్రీ చేత్తో పట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరగ్గా, తిరగ్గా ఆఖరికి రాష్ట్ర సరిహద్దులు దాటితేగాని ముక్తి లేకపోయింది. ఎక్కడో ఒక చోట బ్రతకడానికి అవకాశం ఏర్పడింది కదా అని సంతోషిస్తూ వెంటనే డ్యూటీలో చేరిపోయాను. అలా చేరిన పది సంవత్సరాల కల్లా ఏదో సేన బయలు దేరి అల్లరి చేస్తుంటే, చేసే దేమీ లేక, ఉద్యోగం వదులుకుని మళ్ళీ మాతృభూమి మీద కాలు పెట్టి నాలుగు నెలలుగా తిండికి కడుపు, ఉద్యోగానికి మొహం వాచి తిరుగుతున్నాను.

ఉద్యోగంలో చేరినప్పుడు ఒంటరి గాడిని; ఉద్యోగం ఊడినప్పుడు కుటుంబీకుడిని. ముగ్గురు ఆడముండల సంతానం, ఎప్పుడూ సాధించే ఒక ఆడపెళ్ళాం. ఇంతమందిని వెంట పెట్టుకొని ఇప్పుడు ఉద్యోగం వెదకడం మహా కష్టంగా ఉంది. బ్రహ్మచారిగా ఉన్నప్పటి ఉత్సాహం, ఓపిక ఇప్పుడు లేవు. కుటుంబీకుడి సహజమైన భయం, ఆందోళన ఉన్నాయి నాతో. పదేళ్ళు పని చేయడం మూలంగా ఏర్పడ్డ పరిచయాలు, స్నేహాలు, ఖాతా కొట్టు, అరువు పెట్టే పచారివాడు— ఇవన్నీ వదిలిపెట్టి మరో చోట ఉద్యోగం వెదుక్కోవడం ఎంత కష్టమో అనుభవించిన వాడికి గాని తెలియదు.



ఆంధ్రులకు ఒక కళామందిరం నిర్మించడానికి స్వర్గీయ పొంగుమ్మి సూర్యారావుగారు ఏనాడో తలపెట్టిన మహాకార్యాన్ని వారి సతీమణి శ్రీమతి సరళా సూర్యారావు అహర్నిశలు ప్రయత్నించి సాధించారు. దాని ఫలితమే రాష్ట్రపతి శ్రీ గిరి, రాష్ట్ర గవర్నర్ షా, ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ఇటీవల మద్రాసులో భవన శంకుస్థాపన చేశారు. ఈ విజయాన్ని సాధించిన శ్రీ వి. మోహనరావు కృషిని అందరూ అభినందించారు. ఆ సందర్భంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ కె. కె. షా ప్రసంగిస్తున్నారు. కళావాహిని అధ్యక్షులు శ్రీ బి. కృష్ణమూర్తి, శ్రీమతి సరస్వతీబాయి గిరి, శ్రీ వి. వి. గిరి, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరుణానిధి, గవర్నర్ సతీమణి శ్రీమతి మధుబెన్ షా చిత్రంలో ఉన్నారు.

"ఈ సమస్యకు వెంటనే పరిష్కారం జరగాలి. ఒకడు ఇంకొకడిని దోచుకోవడం అరికట్టకపోతే బాధపడేది మనమే కాదు, మన పిల్లలు, మనుమలుకూడా! అంటే, ముందు తరాలవాళ్ళు మనం చేస్తున్న తప్పు వల్ల చాలా నష్టపోతారు. అందులో ఈ కాలంలో, అంటే జనాభా విపరీతంగా పెరిగిపోతున్న ఈ రోజుల్లో . . ."

చాలా చక్కటి పాయింటు పట్టుకున్నాడు మహానుభావుడు.

"చదువుకున్నవారికి ఉద్యోగావకాశాలు లేకపోవడానికి కారణం జనాభా పెరుగుదల. వయస్సు వచ్చిన ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు కాకపోవడానికి కారణం జనాభా పెరుగుదల (ఈ రెంటికీ గల అవినాభావ సంబంధం ఎవరైనా వివరిస్తే బాగుండును). సరిఅయిన వైద్యసౌకర్యాలు ఎందువలన లేవు? అధిక జనాభా మూలంగా! తిండి లేక జనం మలమల మాడి చనిపోతున్నారంటే దానికి కారణం అధిక సంఖ్యలో జనసంపద పెరిగిపోవడం. అన్నింటికీ మూలకారణం 'అధిక జనాభా'! దానికి కారణం— ఈ దేశంలో భూములకంటే భామలు సారవంతం కావడం. అయ్యో! అదీ విషయం. భామలు సారవంతం కావడానికి కారణం దేవుడు. అద్గదీ! అసలు పాయింటు. ఈ చిక్కంతా తెచ్చిపెట్టింది దేవుడు. నరుడు తెచ్చిన ముప్పును తప్పించుకో వచ్చును గానీ, నారాయణుడు పెట్టిన చిక్కును విడదీయడం ఎవరి తరం? మరి అందువల్ల 'సోదర భారతీయులు' ప్రతిదానికి ప్రభుత్వాన్ని తప్పు పట్టటం మానాలి."

నవ్వుకున్నాను. ఉద్యోగమయితే లేదు గాని, వెధవది మెదడుకు మాత్రం లోటు లేదు. బి. ఎ. తో చదువు ఆపేశాను గాని, లేకపోతే ఏనాడో పిహెచ్. డి. వచ్చి ఉండేది. అప్పుడు నిరుద్యోగి సుబ్బయ్యలా కాకుండా, డాక్టర్ సుబ్బారాయుడిలా ఉండేవాడిని.

ఉన్నట్టుండి ఉపన్యాసం వినిపించడం ఆగిపోయింది. సభ అయిపోయిందేమో అనుకున్నాను. కరెంటు ఫెయిల్ అవడం వల్ల మైక్ పని చేయటం లేదు. స్టేజీ మీద నిలబడి అలానే గట్టిగా అరుస్తున్న ఆయనను వదిలివేసి గడియారం చూసుకున్నాను. అయిదున్నర. అంటే, బస్సు కోసం ఇక్కడ దరిదాపుగా అరగంట నుంచీ నిలబడి ఉన్నానన్న మాట. . . త్వరగా బస్సు వచ్చేస్తే బాగుండును. ఇంటికి పోయి మధ్యాహ్నం నుంచి ఎండ తిరగడం మూలాన అలిసిపోయిన కళేబరాన్ని చాపమీద పారేస్తే హాయిగా ఉంటుంది.

చుట్టూ చూశాను. బస్సు కోసం చాలామంది నిలబడి ఉన్నారు. దర్జాగా కోటు వేసుకున్న వాళ్ళ దగ్గర నుంచీ మొల చుట్టూ తుండుగుడ్డ కట్టుకున్న వాళ్ళదాకా నిలబడ్డారు. ఈ ఆర్థిక వ్యవస్థలో జనం అంతా కలిసి మెలిసి ఉండరన్న సత్యం నిలబడ్డ గుంపును చూస్తే తెలిసిపోతుంది. షైలు కట్టుకొన్నవాళ్ళు ఓ పక్కగా నిలబడ్డారు. వాళ్ళకు కొంచెం దూరంలో శుభ్రమైన టెరికాట్ బట్టలు వేసుకునే తాహతు గల వారి గుంపు. ఇంకో పక్కగా తతిమ్మా వాళ్ళు. ఏ గుంపు కా గుంపు ప్రత్యేక రాష్ట్రాల్లా నిలబడి ఉన్నాయి.

ఇంతలో నా దృష్టి ఓ ఇద్దరు పిల్లల మీద పడింది. దరిదాపుగా ఇద్దరిదీ ఒకటే వయస్సు. నీలం రంగు నిక్కరులోకి తెల్లచొక్కా దోపారు. నీపుమీదున్న సంచీ నిండుకూ పుస్తకా లున్నాయి. స్కూలు నుంచి ఇంటికి పోతున్నా రను కుంటాను. సన్నగా ఎర్రగా ఉన్న కుర్రవాడు కొంచెం ధైర్యంగా అందర్నీ పరీక్షగా చూస్తున్నాడు. రెండవ వాడు మాత్రం ఏదో ఆలోచిస్తూ నేల వంక చూస్తున్నాడు. ఆ ఇద్దరూ మాటి మాటికీ వాళ్ళలో వాళ్ళు గుసగుస లాడుకుంటూ బస్సు వచ్చే వైపు చూస్తున్నారు.

"మన వాళ్ళ కున్న తెగు లిదేనండి..."

ఉలిక్కిపడి మాట వచ్చిన వేపు చూశాను. ఆకు పచ్చ రంగు సూటులో ఉన్న నల్లటి మనిషి మరో ఎర్ర 'టై' తో మాట్లాడుతున్నాడు.

"పక్కవాడు ఏమవుతున్నాడని మనలో ఎవరూ ఆలోచించరు. 'చిన్ని నా పొట్టకు శ్రీరామరక్ష' అనుకుంటూ వెధవ బ్రతుకు బ్రతుకుతున్నాం. రైల్లో చక్కగా కిటికీ పక్క సింగిల్ సీటు మీద ప్రయాణం చేసే పెద్దమనిషి, స్థలం చాలక రైలు పెట్టె కడ్డీ పుచ్చుకుని వేలాడే వాడిని చూసి నవ్వుతాడే గాని, చెయ్యి అందించడు కదా! అందుకే దేశం ఇలా తగలడుతోంది."

వెంటనే మరొకడు అందుకున్నాడు. "ఇంకెంత కాలం లెండి ఈ భాగోతం! ఎంత మంది అడ్డు పడినా మన దేశంలో సోషలిజం వచ్చేస్తుంది. అప్పుడు అందరి పనీ హాయిగా ఉంటుంది."

పచ్చ సూటు ముక్కు ఎర్రబడింది.

"వచ్చేస్తుంది, వచ్చేస్తుంది అనగానే సరా? అందరం కలిసి పని చెయ్యాలి. బలహీన వర్గాలను తతిమ్మా వర్గాలన్నీ కలిసి పైకి తీసుకురావాలి. అసలు, మనుష్యుల దృక్పథంలో మార్పు రావాలండీ! అంతెందుకూ? మీ పొరుగింటి



ఆసామి ఈ రోజు మధ్యాహ్నం భోజనం చేశాడో లేదో కనుక్కున్నారా? లేదు. . . ఎందుకని?"

పుంజుకొని మాట్లాడని ఎదుటి మనిషి డీలాపడి, 'ఏమిటి పిచ్చివాగుడు!' అన్నట్టు మొహం పెట్టి వెర్రి నవ్వొకటి పులుముకున్నాడు.

"స్వంత లాభం కొంత మానుకొని, పొరుగువాడికి తోడుపడాలని ఊరికే అనలేదండి. . ." వాయించేస్తున్నాడు సూటువాలా.

సూటువాలానుచూస్తేముచ్చటేసింది నాకు. ఇనప్పెట్టెలో డబ్బు దాచుకుని అందరికన్నా ఒక మెట్టు పైనే ఉన్నా, తలిమ్మా అందరూ తనతో బాటు ఉండాలంటున్నాడు. ఆహా! ఏం ఉదార బుద్ధి! డబ్బున్న వాళ్ళందరూ ఇలాంటి వారయితే ఎంత బాగుండును!

ఇంతలో ఎర్రటి కుర్రాడు తన స్నేహితుడిని అక్కడే ఉండమని చెప్పి సూటువాలాకు దగ్గరగా వచ్చాడు. వాడి మొహంలో ఇందాకటి ధైర్యం లేదు. ఇష్టం లేని పని అవసరార్థం చెయ్యవలసి వచ్చినవాడిలా ఉన్నాడు. సరిగ్గా చెప్పాలంటే, స్నేహితుల బలవంతం మీద మొట్టమొదటి సారిగా భోగందాని కొంపలో అడుగుపెట్టిన వాడిలా ఉన్నాడు. ఏదో మాట్లాడబోయి మళ్ళీ ఆగిపోయి, వెనక్కి తిరిగి స్నేహితుడి వంక చూస్తూ పిరికిగా నవ్వాడు.

సూటువాలా మళ్ళీ అందుకున్నాడు:

"మనం అనుసరించే విధానాల వల్ల చెడిపోయేది మన పిల్లలుకూడా! వాళ్ళలో పొరుగువాడికి తోడుపడాలన్న ఉద్దేశ్యాన్ని మనం కలిగించాలి. లేకపోతే మరో వంద ఏళ్ళ దాకా ఈ దేశానికి మోక్షం లేదన్నమాట!"

భేష్! భేష్! చక్కటి మాట చెప్పాడు. చప్పట్లు కొట్టేద్దామనుకొని, ఉద్దేశ్యం మార్చుకున్నాను.

ఎర్రటి కుర్రాడు ధైర్యం కూడదీసుకున్నాడు.

"ఏమండి! ఆడుకుంటూంటే నా జేబులో డబ్బులు ఎక్కడో పడిపోయాయండి. బస్సు టిక్కెట్టుకు డబ్బుల్లేవు. మీ రిస్తారా?" ఆ అడగడంలో దీనత్వం లేదు. మరో స్నేహితుడిని— "పది రూపాయలు అప్పియ్యవోయ్!" అన్నంత ధీమాగా, 'కాజువల్'గా అడిగాడు. అడిగిన వెంటనే ఆక్వర్డ్‌గా నవ్వాడు. ఆ నవ్వులోనే తెలిసిపోతూంది వాడింతకు ముందు ఎవరినీ దేహీ అంటూ చెయ్యి చాచి అడగలేదని.

అసలు సంగతి ఇప్పటికి అర్థమయింది నాకు. అందుకే వాడు ఇందాక నా వంక పరీక్షగా రెండు నిమిషాలు చూసి వెళ్ళిపోయాడు. నా మొహం మీద ముష్టి వాడి కళ కనిపించి ఉంటుంది. ముష్టి! ఎవర్ని అడగాలో తెలుసు వాడికి. సోషలిస్టు పెద్దమనిషి తప్పకుండా డబ్బు లిస్తాడు.

వచ్చనూటు ఆ కుర్రాడి వంక పరీక్షగా చూస్తూ రెండు నిమిషాలు ఆలోచించింది.

"నీ పేరేమిటి? మీ నాన్న ఎవరు?" అధికారపూర్వకంగా అడిగాడు.

"నా పేరు రాజండి. మా నాన్నగారు రామనాథంగారండి. ఫుడ్ కార్పొరేషన్‌లో ఎల్డీసీగా పనిచేస్తున్నారు!" ఎల్డీసీ ఉద్యోగం కలెక్టరు హోదాతో సమాన మన్నంత ధీమాగా చెప్పాడు.

సూటువాలా ఒక్క క్షణం మేక మీదకు ఉరకబోయే పులిలా అతి నిశ్శబ్దంగా ఉన్నాడు. ఆ తరవాత గాండ్రించాడు.

"ఇదిగో చూడండి! ఎల్డీసీగా పని చేస్తున్న వాడికి కొడుకును కాన్వెంటులో చదివించే తాహతెక్కడండి? ఈ కుర్రాడి నాన్న లంచాలు తినడం బాగా మరిగి ఉంటాడు. అందుకనే కొడుకుని కాన్వెంటులో చేర్పించాడు... అవున్నా, ఏ కాన్వెంటులో నువ్వు చదువుతున్నది?"

రాజు మొహం పాలిపోయింది. ఎల్డీసీ కొడుకు కాన్వెంటులో ఎందుకు చదవకూడదో ఆ చిన్ని బుర్రకు అంతు పట్టి ఉండదు. వంద హత్యలు చేసి దొరికిపోయిన హంతకుడిని చూస్తున్నట్టుగా క్రూరంగా నిలబడ్డ జనంవంక చూస్తూ, "నేను కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్నాను" అంటూ, ఒక క్షణం ఆగి, "జీతం కట్టక్కరలేదు" అన్నాడు రాజు.

"అయినా, ఈకుర్రడు చెప్పిందంతా నిజమేనని నమ్మక మేమిటి? చిన్నపిల్లలు కూడా మోసాలు చేస్తున్నారండి ఈ కాలంలో!" వాపోవడం మొదలుపెట్టాడు ఖద్దరు పంచె మనిషి.

"ఇదిగో చూడు, రాజా! ప్రొద్దున్నే వచ్చేటప్పుడు బస్సు ఛార్జీలు మీ నాన్న ఇవ్వలేదా?" అన్న సూటువాలా ప్రశ్నకు ఇచ్చాడన్నట్టుగా తల ఊపాడు రాజు.


"మరి ఆ డబ్బేం చేశావు?"

"ఇందాకా చెడుగుడు ఆడుకుంటుంటే పడిపోయాయండి. అదిగో, అక్కడ నిలబడ్డాడే— గోపాల్, వాడి జేబుకు చిల్లుంటే వాడి డబ్బులు కూడా నేనే దగ్గర పెట్టుకున్నానండి." ఇంత వరకూ లేని దీనత్వం ఈ సారి కంఠంలో చోటు చేసుకుంది. డబ్బులు అడగడానికే అభిమానపడ్డ కుర్రాడు ఈ ప్రశ్నలతో మరింత చిన్నపోయాడు.


"నా దగ్గర అబద్ధం చెప్పద్దు. ఆ డబ్బుతో ఏదో కొనుక్కున్నావు కదూ?" తీక్ష్ణంగా ఉన్న సూటువాలా కళ్ళలోకి ధైర్యం కూడదీసుకుని చూస్తూ లే దన్నట్టుగా తల ఆడించాడు.

"నీలాంటి వాడు నిజం చెపుతాడా నా పిచ్చి గాని!" అంటూ పక్కనున్న ఎర్రచొక్కా వేపు తిరిగాడు.

"వేలెడంత వెధవ కదా, వీడి నోటి వెంట ఎన్ని అబద్ధాలో చూడండి! వాళ్ళ నాన్నకు లంచాలు తినడం అలవాటు. ఆ సంగతి నా కెలా తెలుసని అడక్కండి. గుమాస్తాలుగా పనిచేసే వాళ్ళ గుణం నాకు బాగా తెలుసు. వాళ్ళ నాన్న లంచాల



ఇటీవల శ్రీ సి. వి. రమణ రచించిన 'దేవత లెత్తిన పడగ' నాటకాన్ని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ కొట్టం శ్రీరామమూర్తి ఆవిష్కరించారు. మోడ్ యార్కర్ శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్‌కు ఈ పుస్తకాన్ని అంకితం ఇచ్చారు. డాక్టర్ సి. నారాయణరెడ్డి అధ్యక్షతను జరిగిన ఈ సభలో శ్రీ బి.రామదాసుప్రభృతులు ప్రసంగించారు. చిత్రంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ బి. జనార్ధనరెడ్డి కూడా ఉన్నారు.



అనంతపురంలో ఎన్. టి. ఆర్. సాంస్కృతిక కేంద్రంవారు ఇటీవల నిర్వహించిన సినిమా పాటల పోటీల సందర్భంలో సంగీత దర్శకుడు శ్రీ సాలూరు హనుమంతరావుగారిని సత్కరించారు

ధ్యానంలో మునిగిపోతున్నాడు. పేద ... ఖా ..."

ఆ క్షణంలో అబద్ధాలు చెప్పానా? పోనీ చెప్పినా, వాడి నిలా ఇంతసేపు ప్రశ్నలతో హింసించే హక్కు మాటువాళ్లా కెవరిచ్చారు? ... వాడి బస్సు ఛార్జీలనే నిర్ణయమనుకున్నాను. కాని, వెంటనే ఆ ఆలోచనను బలవంతంగా అణగద్రొక్కాను. నా దగ్గరున్నది ఒకే ఒక్క రూపాయి. బస్సు ఇంటికి వెళ్లడానికి ముప్పై పైసలు. మరి రేపు బస్సు ఛార్జీల మాటేమిటి?

ఈ సారి ఎర్ర చొక్కా రంగంలోకి దిగింది.

"నువ్వెక్కడిదాకా వెళ్ళాలి?"

చెప్పాడు రాజా. ఆ స్టేజీకి ఛార్జీ పావలా. ఎర్ర చొక్కా జేబులో నుంచి పర్సు తీశాడు. ఇంతలో గళ్ళ చొక్కా వాడు అడ్డు తగిలాడు.

"డబ్బు లివ్వకండి, మాస్టారూ! అడుక్కోవడంలో ఇదొక రకం. మీ దగ్గర డబ్బులు పుచ్చుకొని మళ్ళీ ఇంకొకర్ని అడుగుతూ ఉంటారు ఇటువంటి పిల్లలు."

ఎర్ర చొక్కా ఎలుగ్గొడ్డు ఆలోచనలో పడింది.

"అయితే, ఒక పని చేద్దాం! నీకు కావలసింది బస్సు ఛార్జీయేగా? నువ్వు నాతోబాటు బస్సెక్కు. నీ టిక్కెట్టు నేను తీసుకుంటాను" అంటూ ఘన కార్యం చేసిన వాడిలా గర్వంగా మాటువాలా కేసి చూడగానే మాటువాలా మొహం పక్కకు తిప్పుకున్నాడు. ఆ పక్కగా నిలబడ్డ టెరిలీన్ చీర చిన్నది తన ఉదార బుద్ధి గమనించిందా లేదా అని అటువేపు దృష్టి సారించి, నవ్వీ నవ్వనట్టుగా పెదాలు కదిపాడు. టెరిలీన్ చీర కళ్ళలో అడ్మిరేషన్ కనిపించింది.

గుండెల నిండా బలంగా ఊపిరి పీల్చి, "ఇదిగో, రాజా! ఇలా వచ్చి నా పక్కగా నించో!" అని అహంకారం తొణికిసలాడే కంఠంతో అన్నాడు.

'అమ్మయ్య' అంటూ నిట్టూర్చాను. ఉంటాడు తప్పకుండా ఎక్కడో ఒక చోట మంచి వాడు. మంచిపని ఏ ఉద్దేశ్యంతో చేసినా మంచిపనేనని నానమ్మకం.

రాజా సందేహిస్తూ నిలబడ్డాడు. వా డలా ఎందుకు సందేహిస్తున్నాడో నా కర్థం కాలేదు.

"మా గోపాల్ ఇల్లుకూడా మా ఇంటిపక్కనేనండి. వాడి దగ్గర కూడా డబ్బుల్లేవండి..." మాటలు సాగదీస్తూ నవ్వులాంటి దొకటి ప్రదర్శించాడు.



శిల్ప సుందరి
ఫోటో — కె. రమేష్ (హైదరాబాదు)

తేలు కుట్టినట్టుగా ఎగిరి పడ్డాడు ఎర్రచొక్కా మనిషి.

"నీ తంతు చాలా బాగుందోయ్! మీ అందరికీ టిక్కెట్లు కొనడానికి నేనేమన్నా డబ్బు పాతర వేసుకు కూర్చున్నా ననుకున్నావా? నీ వరస చూస్తుంటే ఇక్కడ నిలబడ్డ వాళ్ళందరికీ టిక్కెట్లు కొనమనేలా ఉన్నావు. అదేం కుదరదు. నీ ఒక్కడికే టిక్కెట్టు తీసుకుంటాను. అంతే!"

తన సర్వస్వం దోచుకుపోతుంటే పడే బాధ అతగాడి మొహంలో కనిపించింది నాకు. మరో పావలాకోసం అంత బాధపడాలా? ఏమో?

రాజుకు ఈ ఏర్పాటు నచ్చినట్టుగా ఉంది. వెనక్కు తిరిగి వచ్చి గోపాల్‌తో మాట్లాడాడు.

"ఆయన నాకు టిక్కెట్టు తీసుకుంటా నంటున్నాడు. నువ్వు మరెవరి నైనా అడగకూడదూ?"

గోపాల్ మరింతగా భూమిలో గుచ్చుకుపోతూ, 'నా చేతకాదు' అన్నట్టుగా బుర్ర అడ్డంగా ఊపాడు.

"అలా అంటే ఎలారా? ఇక్కడి నుంచి మనం నడిచి వెళ్ళడం కష్టం. అడగడం ఏమంత కష్టం కాదు. 'ఏమండీ, పావలా ఇస్తారా?' అని అడిగేస్తెయ్యి." చాలా తేలిక అన్నట్టుగా చెప్పాడు. మొహమాటంగా గోపాల్ తలఎత్తి అందరివంకా చూశాడు. బహుశా ఎవరిని అడుగుదామా అని కాబోలు. ఆవేశంలో ఉన్న విద్యార్థులను చూసి భయపడిన లెక్చరరులా తల వాల్చేశాడు.

స్నేహితు డిక ఎవరినీ అడగలేడనే నిశ్చయాని కొచ్చాడు రాజా. చేసే దేమీ లేక స్నేహితుడి టిక్కెట్టు బాధ్యతకూడా తన నెత్తిమీదనే వేసుకొని మరో ఆసామి దగ్గరకు వెళ్ళి డబ్బు అడిగాడు. 'లేదు' అన్నట్టుగా పెదాలు కదిపాడు అతగాడు. మరెవరిని అడుగుదామా అని చూస్తున్నాడు రాజా. నన్నడగకుండా ఉంటే బాగుండు ననుకున్నాను.

ఈ తతంగమంతా చూస్తున్న ఎర్రచొక్కకి కోపం వచ్చింది. అతగాడికి కోపం వచ్చిన సంగతి పచ్చ మాటువాలా కనిపెట్టి అందుకున్నాడు.

"పది సంవత్సరాలు పరిగ్గా లేని బొట్టికాయ వెధవ, చూడండి, సిగ్గు లేకుండా ఎలా అడుక్కుంటున్నాడో? వాడి టిక్కెట్టు డబ్బులు వాడు సంపాదించుకున్నాడు కదా, మరొకడి గోల వాడి కెందుకండి? సిగ్గూ లజ్జా లేని పిల్లలండి ... వెధవ పెంపకాలు!"

మరొకరిని అడగడానికి అడుగు ముందుకు వేసిన రాజా ఆగిపోయాడు. అవమానంతో ఎర్రబడిన వాడి మొహం చూస్తుంటే, వాడిని గురించిగానీ, వాడి తల్లిదండ్రుల గురించి కానీ అంత మాట ఇంతవరకూ ఎవరూ అని ఉండరనిపించింది నాకు.

దానితోబాటు ఆశ్చర్యం కూడాకలిగింది నాకు. 'ఇందాకటి మంచి మనిషన్న ప్రతి ఒక్కడూ పక్కవాడికోసం కొద్దో గొప్పో ఆలోచించా లంటున్నాడు కదా, అకస్మాత్తుగా ఇలా మారిపోయా డేమిటి?' మాటువాలా మీది చిరాకుతోబాటు రాజామీద అభిమానం కూడా పెరిగింది నాలో.

తన స్నేహితుడు కష్టంలో ఉన్నప్పుడు ఆదుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. టిక్కెట్టు డబ్బు ల్లేక బస్సెక్కలేక పోతే స్నేహితుడు పడే బాధ ఊహించుకొని తను బాధపడుతున్నాడు. ఎవర్నీ, ఎప్పుడూ చెయ్యెత్తి ముష్టి అడగనివాడు, మరొకడికోసం అభిమానం చంపుకొని పదిమందిచేత 'లేదు' అనిపించుకొంటు న్నాడు ఆ కుర్రాడు నిజమైన సోషలిస్టు అనిపించింది.

ఇంతలో బస్సు వచ్చేసింది. గబగబ జనం ఎగబడ్డారు. ఎర్ర చొక్కా అతను రాజును పిలిచాడు బస్సెక్కమని.

"మరి గోపాల్ ఒక్కడే ఇక్కడుండి పోతాడండి." బాంగ్లాదేశ్ కాందిశీకుల సమస్యలా మాట్లాడాడు రాజా.

పచ్చమాటు అందుకుంది.

"నువ్వు వెంటనే బస్సెక్కు. నీ టిక్కెట్టు ఆయన తీసుకుంటానన్నారు. ఇంకొకడి గొడవ పట్టించుకోకుండా వెళ్ళిపో! లేకపోతే వాడితోపాటు నువ్వూ ఇక్కడే ఉండిపోవాల్సి వస్తుంది."

ఇంకా తటపటాయిస్తున్న రాజాను చూసి, "వాడికి కావలసింది టిక్కెట్టు కాదండి. డబ్బులు ... నేను అప్పుడే అనుకున్నాను వీ డో దొంగవెధవని" అన్నాడు మాటువాలా.

ఇక అవమానాలు భరించే శక్తి లేక పోయిందేమో, వెంటనే బస్సెక్కాడు రాజా. వెనక్కి తిరిగి స్నేహితుడి వంక చూసే ధైర్యం లేక అనుకుంటాను, తల అటూ ఇటూ తిప్పకుండా తదేకంగా ఎటో చూడసాగాడు.

కండక్టరు విజిల్ వేశాడు. బస్సు కదలబోతుండగా గోపాల్ వైపు చూశాను. నిస్సహాయంగా, ఉబికే కన్నీళ్ళను ఆపుకోవడానికి ప్రయత్నిస్తున్న గోపాల్‌ని చూడగానే అనుకోకుండా అప్రయత్నంగా బస్సు దిగిపోయాను. దుమ్ము రేపుకుంటూ వెళుతున్న బస్సువంక ఒక్కసారి చూసి గోపాల్ వేపు వెళ్ళాను.

నాలో రకరకాల ఆలోచనలు సుడులు తిరగడం ప్రారంభించాయి. రాజాలాంటి కుర్రవాడికి ఇటువంటి సంఘటనలు మరో రెండుసార్లు జరిగితే, వాడు పెరిగి పెద్దవాడయిన తరవాత సాటివాడికి తోడుపడాలన్న భావం వాడిలో లవలేశమన్నా మిగులుతుందా? పెరిగి పెద్దవాడయిన తరవాత రాజా ఈ రోజు తెలుసుకున్న నిజాన్ని ఏ 'ఇజం'గా మలుచుకుంటాడు! !

మైక్ పనిచేయడం మొదలయినట్టుంది. "సోదర భారత వీరుల్లారా" అంటూ అరుస్తున్నాడు మరో పెద్ద మనిషి. ★